# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.11.11.2024.**

**బైక్ దొంగతనం కేసులలో నిందితుడు అరెస్ట్**

**సుమారు 10 లక్షల రూపాయల విలువైన 20 బైకులు స్వాధీనం.**

ఎన్.టి.ఆర్ జిల్లా నందు జరుగుతున్న దొంగతనాలు లను నివారించడంలో ప్రత్యేక దృష్టి సారించి నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.,గారి ఆదేశాల మేరకు డీసీపీ గౌతమిషాలి గారు ఐ.పి.ఎస్.,, గారు, దక్షిణ ఏ.సి.పి. యు.బంగారు రాజు గార్ల పర్యవేక్షణలో కృష్ణలంక ఇన్స్పెక్టర్ ఎస్.ఎస్.వి.నాగరాజు ఆధ్వర్యంలో క్రైమ్ ఎస్.ఐ. ఏ.సూర్యనారాయణ గారు వారి సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన బైక్ దొంగతనాల సంఘటనా స్థలాలను పరిశీలించి అక్కడ ఆధునిక సాంకేతిక ఆధారాలను సేకరించి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు కృష్ణ లంక క్రైమ్ ఎస్.ఐ.గారు వారి సిబ్బందితో కలిసి నిన్న అనగా ది.10.11.2024 తేదిన సాయంత్రం నల్ల గేటు సమీపంలో వాహన తనిఖీ చేస్తున్న సమయంలో పోలీస్ తనిఖీలను గమనించి పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించి అతని వద్ద నుండి సుమారు 10 లక్షల విలువైన 20 మోటార్ బైక్ లను స్వాదీనం చేసుకోవడం జరిగింది.

**నిందితుడి వివరాలు:**

1. పశ్చిమ గోదావరి జిల్లాకు బీమవరం, రాయలం గ్రామానికి చెందిన నంద్యాల రామకృష్ణ రాజు (50 సం.).

పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నంద్యాల రామకృష్ణ రాజు ఇతను కాంట్రాక్ట్ సి.సి.రోడ్లు పనులు చేస్తూ ఉంటాడు. ఈ క్రమంలో చెడు వ్యసనాలకు మరియు జల్సాలకు అలవాటు పడి తన వద్ద ఉన్న మూడు సొంత బైకులను తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసాడు. తన చెడు వ్యసనాలకు మరియు జల్సాలకు డబ్బులు సరిపోక ఏదైనా చేసి డబ్బులు సంపాదించాలని ఆలోచించి గతంలో తాను బైకులు తాకట్టు పెట్టిన విషయం గుర్తుకు వచ్చి, బైకులను దొంగతనం చేసి వాటిని అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దాం అని నిర్ణయించుకున్నాడు.

ఈ క్రమంలో తన ఉరిలో దొంగతనం చేసి దొరికితే  అందరికి తెలిసిపోతుందనుకుని దూరంగా వెళ్లి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ సంవత్సరం మార్చ్ నెలలో బీమవరం నుండి విజయవాడ వచ్చి బస్టాండ్ సమీపంలో పార్క్ చేసి ఉన్న బైకును గమనించి నఖిలీ తాళాలతో తీయడానికి ప్రయత్నించగా రావడంతో ఆ బైక్ ను తీసుకుని వెళ్ళిపోయాడు.

ఈ విధంగా  విజయవాడ నగరంలో కృష్ణలంక, సూర్యారావు పేట మరియు సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ల పరిదిలో బైక్ దొంగతనాలు చేసాడు. ఒక్కసారిగా అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని, అప్పుడు ఇంకా బాగా జల్సాలు చేయవచ్చు అనే ఆలోచనతో దొంగాతానాలు చేసి వాటిని దాచిపెట్టాడు.  కేవలం ఎనిమిది నెలల కాలంలో మొత్తం 20 మోటార్ బైక్ లను దొంగతనం చేసి వాటిని ఎక్కడికైనా తీసుకువెళితే దొరికిపోతా అనే ఉద్దేశంతో వారధి డౌన్ పక్కనే ఉన్న ఒక పాడుబడిన భవనంలో ఉంచాడు.

ఈ నేపధ్యంలో ది.10.11.2024 తేదిన సాయంత్రం సిటీ బస్ స్టాండ్, మాధురి ఫుడ్ కోర్ట్ సమీపంలో పార్క్ చేసి ఉన్న వాహనాన్ని  దొంగిలించి దీనిని కూడా పైన తెలిపిన ప్రదేశంలో దాచడానికి వెళుతున్న సమయంలో కృష్ణ లంక క్రైమ్ పోలీస్ వారికి రాబడిన పక్క సమాచారం మేరకు నల్ల గేటు సమీపంలో తనిఖీలను చేసి నిందితుడిని పట్టుకోవడం జరిగింది. ఇతని సమాచారంతో గతంలో దొంగతం చేసిన 19 మోటార్ బైక్ లను స్వాదీనం చేసుకోవడం జరిగింది.

నిందితుడిని పట్టుకుని సుమారు 10 లక్షల విలువైన 20 మోటార్ బైక్ లను స్వాదీనం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించిన కృష్ణ లంక  ఎస్.ఐ. ఏ.సూర్యనారాయణ, క్రైమ్ హెడ్ కానిస్టేబుల్స్ జి.సాంబయ్య, జి ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ కె.బాబురావు లను పోలీస్ కమీషనర్ గారు మరియు పోలీస్ అధికారులు అబినంధించారు.

* * *